వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## శ్రీకాళీదుర్గ అమ్మవారిని దర్శించుకున్న మండిపల్లి

రాయచోటి గ్రామీణ, మే 23, ప్రభాతవార్త: బెంగళూరులోని ప్రసిద్ధ శ్రీకాళీ దుర్గ పరమేశ్వరి దేవి అమ్మవారిని గురువారం రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయనతో పాటు పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.



## భక్తజనంతో కిక్కిరిసిన వేయినూతుల కోన



### ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద
## పటిష్టమైన బందోబస్తు

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి విజయరామరాజు
- వీసీ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించిన.. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



కడప, మే 23, ప్రభాతవార్త:

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు జిల్లా కౌంటింగ్ కౌంటింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేసామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి విజయరామరాజు పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలపై.. రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా.. అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి విజయరామరాజు తోపాటు.. జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్, ఏఎస్పీ సుధాకర్ లు హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా.. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ... చెదురుమదురు సంఘటనలు మినహా అందరి సమిష్టి కృషితో ఈ నెల 13 న రాష్ట్రంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో వచ్చే నెల 4 న జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేసుకుని విజయవంతంగా నిర్వహించాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆయన కోరారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఖచ్చితమైన ఫలితాలను త్వరితగిన ప్రకటించేలా అన్ని ముందస్తు ఏర్పాట్లు ప్రణాళికా బద్ధంగా చేసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను ముందుగానే చేసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపులో ఎటు వంటి వివాదాలకు తావులేకుండా సంబందిత వివరాలను అంటే ఏ రోజు న, ఎన్నిక గంటలకు, ఎన్ని టేబుళ్లపై ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతున్నది అనే వివరాలను వ్రాతపూర్వకంగా సంబందిత అభ్యర్థులకు, ఎన్నికల ఏజంట్లకు ముందుగానే తెలియజేయలన్నారు. పాత్రికేయులకు ప్రత్యేకంగా మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. గుర్తింపు కార్డులు లేని వ్య

3లో

### కౌంటింగ్ కేంద్రంలో
## మూడంచెల భద్రత

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు అన్ని ఏర్పాట్లతో కౌంటింగ్ కు సన్నద్ధం
కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్





రాయచోటి మే 23, ప్రభాతవార్త:

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లా కేంద్రంలోని కౌంటింగ్ కేంద్రంలో ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి వివరించారు. గురువారం విజయవాడలోని సచివాలయం నుండి సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు భద్రతా చర్యలు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్ తోపాటు డిఆర్వో సత్యనారాయణ రావు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్లో ముందుగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ... చిన్న చిన్న సంఘటనలు మినహా అందరి సమిష్టి కృషి, భాగస్వామ్యంతో ఈనెల 13న రాష్ట్రంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, అదే స్ఫూర్తితో జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి ప్రణాళిక మేరకు పటిష్టమైన ఏర్పాట్లు చేసుకొని కౌంటింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాలను ప్రకటించేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. కౌంటింగ్ సందర్భంగా ముందస్తుగా పటిష్టమైన భద్రత, బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పాత్రికేయులకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ... పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గం అన్నింటికి రాయచోటి నందలి సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో సీసీ కెమెరాల నిఘాలో కౌంటింగ్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు. పార్లమెంటు మరియు ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు కౌంటింగ్ కేంద్రంలో 14 టేబుల్ లను ఏర్పాటు చేశామని, ఈవీఎం స్ట్రాంగ్ రూముల నుంచి కౌంటింగ్ కేంద్రానికి ఈవీఎంలను తీసుకొచ్చే దారిలో సీసీ కెమెరాలు మరియు బ్యారికేడింగ్, కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశించేందుకు ఏజెంట్లు అధికారులకు విడిగా బ్యారికేడింగ్ ఏర్పాటు చేశామని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేరకు కౌంటింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని కౌంటింగ్ కేంద్రం లో మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామని, కౌంటింగ్ కేంద్రాలు స్ట్రాంగ్ రూముల వద్ద ప్రత్యేక భద్రత బలగాలను ఏర్పాటు చేశామన్నారు. మీడియా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్లమెంట్ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ మరియు ఈవీఎంల లో పోలైన ఓట్ల కౌంటింగ్ కొరకు అదనంగా ఏఆర్ఓ లను, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వ్ లను నియమించడం జరిగిందన్నారు. కౌంటింగ్ నిమిత్తం నియమించిన సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా సాఫీగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాల ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తాళ్లపాకలో
## వైభవంగా శ్రీవారి కల్యాణం

- అన్నమయ్య థీమ్ పార్కులో ఘనంగా శ్రీవారి ఊంజల సేవ
- భక్తులకు శరణాగతి నేర్పిన అన్నమయ్య
- విశాఖ శారద పీఠాధిపతి స్వరూపానందేంద్రస్వామి
- వైభవంగా ప్రారంభమైన అన్నమయ్య జయంతి ఉత్సవాలు

రాజంపేట అర్బన్, మే23 ప్రభాతవార్త

పద కవితా పితామహుడు, తొలివాగ్గేయ కారుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 616వ జయంతి ఉత్సవాలు గురువారం తాళ్ళపాకలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తాళ్లపాకలోని ధ్యానమందిరం వద్ద ఉదయం శ్రీవారి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. విశాఖ శారద పీఠాధిపతి స్వరూపానందేంద్రస్వామి పాల్గొన్నారు. వేద పండితులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణవేదిక వద్దకు తీసుకొచ్చారు. శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుల్లో ఒకరైన వేణుగోపాల్ దీక్షితుల ఆధ్వర్యంలో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు,



3లో

## ఓట్ల లెక్కింపు రోజు శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా ఎస్పీ కృష్ణారావు**

రాయచోటి గ్రామీణ, మే 23, ప్రభాతవార్త:

ఓట్ల లెక్కింపు రోజు శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఓట్ల లెక్కింపు రోజున శాంతిభద్రతలపై జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్ జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి ఆర్వోలు, రాయచోటి, మదనపల్లి, రాజంపేట డీఎస్పీలు మరియు ఇతర పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జూన్ 4వ ఎన్నికల ఫలితాల రోజున శాంతిభద్రతలను పరిరక్షించాలని 144 సెక్షన్‌ను పటిష్టవంతంగా అమలు చేయాలని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డీఆర్ఓ సత్యనారాయణరావు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### కన్నుల పండుగగా
## గంగా రాజరాజేశ్వరి దేవి సమేత అగస్త్యేశ్వర స్వామి



ప్రొద్దుటూరు, మే 23, ప్రభాతవార్త: పట్టణ నడిబొడ్డున సాక్ష్యాత్తు అగస్త్య మహామునిచే ప్రతిష్టితమైన అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ఈఓ శంకర్‌బాలాజి, పాలకమండలి చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం గంగా రాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వరస్వామి రథోత్సవాన్ని నిర్వహించారు. వేకువజామున అగస్త్యేశ్వర మహాముని ప్రతిష్టించిన శివలింగానికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికివిశేశ అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. గంగా రాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను విశేష అలంకరణ చేసి పూలతో అలంకరించినరథంపై కొలువుదీర్చారు. పురవీధుల్లో శివనామస్మరణల మధ్య వైభవోపేతంగా రథోత్సవం జరిపారు. దారి వెంబడి చక్కభజనలు, మహిళల కోలాటం, మంగళవాయిద్యాలమధ్య స్వామి వారి రథోత్సవం ఘనంగా జరిగింది. ఆలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం వెదుర్లబజార్, గంగమ్మకట్ట వీధి, కొవ్వూరు గ్యారేజ్ మీదుగా మధ్యాహ్నంఅమ్మవారి శాల వద్దకు చేరుకుంది. తిరిగి సాయంత్రం ప్రారంభమై మెయిన్‌బజార్, పప్పులబజార్, లైటుపాళెంల మీదుగా రథం ఆలయానికి చేరుకుంది. దారి వెంబడి భక్తులుకొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులు ఇచ్చి భక్తి శ్రద్ధలతో పూజించారు.



### వైభవంగా
## సీతారాముల కల్యాణం



ఒంటిమిట్టమే23ప్రబాతవార్త:

స్దానిక కోదండరామాలయంలో గురువారం సీతరాముల కల్యాణ ం ఆత్యంత వైభవంగా జరిగింది. ప్రతి నెల పౌర్ణమి రోజున ఆలయంలో సీతారాముల కాల్యాణం ను నిర్వహిస్తారు. ఆందులోబాగంగా గురువారం ఆలయంలో కాల్యాణం నిర్వహించారు. వేకువ జామునే ఆలయ ఆర్చకులు మూల విరాట్‌లకు ఆభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ఆర్చకులు శ్రావణ్‌కుమార్, పవన్‌కుమార్‌లు వేద మంత్రోచ్చారణ మద్య ఉత్సవ మూ ర్తులను కాల్యాణ వేదికపై ఆశీనులను చేశారు. ఆర్చకులు కల్యాణ తంతును ప్రారంభించారు. సరిగ్గా 10.30 నిమిషాలకు ఉత్సవ మూర్తులపై జిలకల బెల్లం ఆమర్చారు. తరువాత మాంగల్యదారణ గావించారు. కల్యాణ సందర్బంగా భక్తులు తరలివచ్చరు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆదికారులు తదితరులుపాల్గోన్నారు.

## ఎన్నికల కౌంటింగ్ రోజు అలజడులు సృష్టిస్తే చర్యలు
## - అన్నమయ్య జిల్లా డీఎస్పీ రామచంద్రరావు



రామాపురం, మే 23, ప్రభాతవార్త:
ఎన్నికల కౌంటింగ్ రోజున గ్రామాల్లో అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా డీఎస్పీ పి.రామచంద్ర రావు తెలిపారు. స్థానిక పీఎస్ ఆవరణలో గురువారం మండలానికి సంబంధించిన పలువరు నాయకులు, ప్రజలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా గ్రామాల్లో అనుమానం వచ్చిన ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామన్నారు. ఫలితాల రోజున గలాటాలు చేయడం మానుకోవాలన్నారు. ర్యాలీలు, సభలు నిషేధమన్నారు. ఆ రోజున 144 సెక్షన్ అమలులో ఉంటుందని నలుగురికి మించి ఒక చోట ఉండకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె సీఐ గంగనాథ్‌బాబు, ఎస్సై వి.ఎల్.ప్రసాద్‌రెడ్డి, ఏఎస్సై శ్రీనివాస్ శర్మ, ఎస్‌బీ కానిస్టేబుల్ రమేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి రైతుకు
## వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయాలి

రామాపురం, మే 23, ప్రభాతవార్త:
ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో అర్హులైన రైతులందరికీ వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేయాలని అన్నమయ్య జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు వంగిమల్ల రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రామాపురంలో గురువారం ఆయన రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేరుశనగ విత్తన కాయలు సాగు చేయడానికి ఆశాజనకంగా ఉన్నారని ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో రైతులు వేరుశనగ సాగుకకు మొగ్గు చూపుతున్నారు. అర్హులైన రైతులందరికీ మంజూరు చేసి పంపిణీ చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## పిల్లలకు కథలే ఆధారం..

కడప కార్పొరేషన్, మే 23, ప్రభాతవార్త: కడప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ 9వ రోజు గురువారం ఉదయం పిల్లలకు లైబ్రేరియన్ జేమ్స్ కథలు చెప్పారు. పిల్లల చేత కథలు కూడా చదివించారు. కథల ఆధారంగా బోధిస్తే పిల్లలకు అర్థమవుతుందన్నారు. అనంతరం సమీర్ బాషా విద్యార్థులకు మ్యాజిక్‌పై మెళకువలు నేర్పించారు. ఈ సమ్మర్ క్యాంప్‌నకు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 55 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ నాదెండ్ల బాబ్జీ, లైబ్రేరియన్ సుబ్రమణ్యం, రికార్డు అసిస్టెంట్ సుబ్బమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పదకవితా పితామహుడు అన్నమయ్య..



కడప వైద్యవిభాగం, మే 23, ప్రభాతవార్త:
అదిగో అల్లదిగో, బ్రహ్మ ఒక్కటే పరబ్రహ్మం ఒక్కటే అన్న ఎన్నో ఉత్తమ భక్తి గీతాలను అందించిన అన్నమాచార్యులకు ప్రతి ఒక్కరూ తమ గుండెలలో పెట్టుకున్నారని వైద్యులు డా.గోపీనాథ్ అన్నారు. రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో అన్నమయ్య జయంతి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా డా.గోపీనాథ్ అన్నమయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామికి ఎంతో భక్తుడైన అన్నమయ్య మన జిల్లాలో జన్మించడం ఎంతో అదృష్టమన్నారు. రాబోయే రోజుల్లో అన్నమయ్య జయంతి ఉత్సవాలను కడప నగరంలో జరిపించడానికి జిల్లా అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు సంపత్‌కుమార్, యూనోస్ యోగి తదితరులు పాల్గొన్నారు.

## జాతరలకు పోలీసుల అనుమతి తప్పనిసరి
## - ఎస్సై శివకుమార్



తంబళ్లపల్లె, మే 23, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె మండలంలో జరిగే జాతరలు, తిరునాళ్ల నిర్వహణకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై శివకుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జాతరలో బాణాసంచా పేల్చడం, డీజేలు, ఆర్కెస్ట్రా, రికార్డింగ్ డ్యాన్స్‌లు, చాందినీ బండ్ల మెరవణి, మైక్‌సెట్‌ల అనుమతి తీసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## ముమ్మరంగా దివ్యాంగుల సర్వే



తంబళ్లపల్లె, మే 23, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె మండలంలో జిల్లా విద్యాశాఖాధికారి ప్రకాష్‌రెడ్డి, సహిత జిల్లా విద్యా కోఆర్డినేటర్ జనార్ధన్ ఆదేశాల మేరకు తంబళ్లపల్లె దివ్యాంగుల భవిత కేంద్ర ప్రజా ప్రతినిధులచే దివ్యాంగుల సర్వే ముమ్మరం చేశారు. మండల విద్యాశాఖాధికారులు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడుల సూచనల మేరకు భవిత ఐఈఆర్పీలు రేఖ, శ్రావణిల ఆధ్వర్యంలో రెండు బృందాలుగా మండలంలోని గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి గుర్తించి భవిష్యత్తులో దివ్యాంగులు మానసిక చైతన్యంతో పాటు విద్యలో రాణించడానికి దోహదపడుతుందని దివ్యాంగుల తల్లిదండ్రులను ఒప్పించి భవిత కేంద్రానికి రప్పించడానికి కృషి చేస్తున్నారు. ఈ సర్వేలో భవిత కేంద్ర ప్రతినిధులు, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం



వీ ం బ లి ,
మే23,ప్రభాతవార్త :
మండల కేంద్రంలో వెలసిన అతి పురాతనమైన హరిహరాదుల దేవస్థానంలో గురువారం బుద్ధ పౌర్ణమి సందర్భంగా లక్ష్మీ నరసింహ, శివపార్వతుల కళ్యాణం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి దేవతలకు అభిషేకాలు, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాల నుండి ప్రజలు, భక్తులు, అధిక సంఖ్యలో తరలి వచ్చారు. వచ్చిన ప్రజలకు, భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఆదేరోజు రాత్రి లక్ష్మీనరసింహ, శివపార్వతులను మండల కేంద్రం లో తప్పెట్లు, తాళాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు, స్థానిక ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి, స్థానిక టిడిపి నాయకులు తాటిగుట్ల శ్రీదర్ రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, గ్రామ నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి



కడప ఎడ్యుకేషన్, మే 23, ప్రభాతవార్త:
కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలో ప్రభుత్వ అనుమతి లేకుండా పేస్ జూనియర్ కళాశాల యాజమాన్యం తరగతులు నిర్వహిస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని వెంటనే పేస్ జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం (పీఎస్‌యూ) రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్‌లు డిమాండ్ చేశారు. ఫేస్ జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఇంటర్మీడియట్ జిల్లా అధికారి ఆర్ఐవో వెంకట సుబ్బయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐఐటీ, జేఏఈఈ, నీట్ అనే ఫౌండేషన్ పేర్లతో సౌత్ ఇండియాలోఏ మొట్ట మొదటి కళాశాల అంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా నాయకులు గోపీ, రెవల్యూషనరీ యూత్ ఫ్రంట్ జిల్లా నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల గుర్తింపు, నమోదు సర్వే



రాయచోటి గ్రామీణ, మే 23, ప్రభాతవార్త:
రాయచోటి పట్టణంలో విభిన్న ప్రతిభా వంతుల గుర్తింపు మరియు నమోదు సర్వేను సందర్శించి తల్లిదండ్రులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష అధికారి శివప్రకాష్‌రెడ్డి మరియు సమ్మిళిత విద్యా సమన్వయకర్త జనార్ధన్ 1 నుంచి 18 సంవత్సరాల లోపు వయసు గల ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి అలాగే 21 రకాల ప్రత్యేక అవసరాలను కల్పించి వారికి సమగ్ర శిక్ష తరుపున అన్ని రకాల అలవెన్సులు అందించడం జరుగుతుందని తల్లిదండ్రులకు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. ఏపీ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రాష్ట్రమంతా స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగే ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా జరుగుతుందని ఇది మండల విద్యాశాధికారులు, హెడ్మాస్టర్లు, ఐఈఆర్‌పీలు అందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పీలు జనార్ధన్, త్రిలోక్, జమాలుల్లా పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అన్నమయ్య 616వ జయంతి



రాయచోటి గ్రామీణ, మే 23, ప్రభాతవార్త:
తొలి వెలుగు వాగ్గేయకారుడు, పదకవితా పితామహుడు అన్నమయ్య కారణ జన్ముడని, 32వేల సంకీర్తనలతో భగవంతుని గణగణాలను కీర్తించి శాశ్వతమైన బ్రహ్మపదాన్ని చేరుటకు ఈ నాటి సమాజానికి గొప్ప మార్గదర్శకుడయ్యారని సమాజంలో భగవంతుడు ఉన్నాడని నిరూపించిన పరమ తాత్వికుడని ఆయన కీర్తనలు అజరామరమని స్వామీజీ సింహయాజీ కొనియాడారు. గురువారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో కలెక్టరేట్‌కు సమీపంలో గల గుండాంజనేయస్వామి దేవాలయంలో అన్నమయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నమయ్య కూడలిలో మంత్ర రాజపీఠం ఢిల్లీ స్వామీజీ సింహయాజీ అన్నమయ్య విగ్రహానికి పూలమాల వేసి పూజలు నిర్వహించి ప్రసంగించారు. పలువురు ప్రముఖులు అన్నమయ్యకు ఘన నివాళి అర్పించారు.

## బడి , గుడితోనే గ్రామాలు అభివద్ధి

కేవి.పల్లె, మే 23ప్రభాతవార్తః
ప్రతి గ్రామంలోను బడి, గుడి ఉంటనే పిల్లలు విద్యావంతులై గ్రామాలు అభివద్ధి చెందుతాయని ఫ్రెండ్లీ వెల్ఫేర్ సంస్థ అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి అన్నారు.
గురువారం ఎం.వి.పల్లె పంచాయతీ జాండ్రపేట ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు పూర్వ కలయిక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్లీ వెల్ఫేర్ సంస్థ సభ్యులువిరాళాలు సేకరించి గ్రామంలోని ఉన్నత పాఠశాలతో పాటు ఆలయాల పునరుద్దరణకు తోడ్పాటు అందిస్తున్నామన్నారు. ఈసంస్థకు మరింత మంది సభ్యులుగా చేరి గ్రామాల అభివద్దికి సహకరించాలని కోరారు. ఈఏడాది జాండ్రపేట ఉన్నత పాఠశాల తరగతి గదుల నిర్మాణానికి నిధులు వెచ్చించి నెల రోజులు లోపు తరగతి గదులు నిర్మించడం జరుగుతుందన్నారు. ఈపాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగారని ప్రతి ఒక్కరు పాఠశాల అభివద్దికి కషిచేయాలన్నారు. గ్రామంలోని పెద్దలకు శాలువలు కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం , సర్పంచి రత్నాకర్‌రెడ్డి,సంస్థసభ్యులుధనుంజయరెడ్డి,హరినాథరెడ్డి,ప్రతాప్‌రెడ్డి, రామస్వామిరెడ్డి, దేవరాజులురెడ్డి, సుధాకర్‌రెడ్డి, వై.వి.రమణ, రాజారెడ్డి, సుబ్బారెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విశేష అలంకరణలో చిన్న యల్లమ్మ



కేవి.పల్లె, మే 23 ప్రభాతవార్తః
మండలంలోని చీనేపల్లెలో వెలసిన చిన్నయల్లమ్మ పెద్దయల్లమ్మ జాతరలో భాగంగా గురువారం చిన్న, పెద్ద యల్లమ్మ దేవతల ఆలయాలను విద్యుత్ దీపాలంకరణ చేసి పూలతోరణాలతో ఆలయాలను ముస్తాబుచేశారు. చిన్న యల్లమ్మ దేవతకు విశేష అలంకరలు చేసి ఆలయ పూజారి విజయకుమారస్వామి అమ్మవారికిఅభిషేకం అర్చనలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## నేటి నుంచి సప్లమెంటరీ ఇంటర్ పదవ తరగతి పరీక్షలు

లక్కిరెడ్డిపల్లె,మే 23,ప్రభాతవార్త:
నేటి నుంచి లక్కిరెడ్డిపల్లె లో శ్రీ వెంకటేశ్వర ఎయిడెడ్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి,రెండవ సప్లమెంటరీ పరీక్షలు జరుగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు.సప్లమెంటరీ పరీక్షలు ఇంటర్ ఫస్ట్ ఇయర్,సెకండ్ ఇయర్ ఫెయిల్ అయిన వారు వెయ్యి మంది పైగా ఉన్నారని విద్యార్థులు నేటి నుంచి పరీక్షకు హాజరవుతారని ఆయన తెలియజేశారు.ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ కు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సెకండ్ ఇయర్ కు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 4 గంటల వరకు పరీక్ష ఉంటుందని ఆయన తెలియజేశారు.పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేశామని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు త్రాగునీరు వైద్యము అన్ని అందుబాటులో ఉంచామని ఆయన తెలియజేశారు అలాగే ఏపీ మోడల్ స్కూల్లో పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు 600 మంది ఉన్నారని మోడల్ స్కూల్ ప్రన్సిపల్ శివశంకర్ రెడ్డి తెలిపారు అన్ని ఏర్పాటు చేశామని బాత్రూములు త్రాగునీరు అన్ని వసతులు ఏర్పాటు చేశామని ఆయన విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలన్నారు విద్యార్థులు హాల్ టికెట్ తో పరీక్ష కు హాజరు కావలసిందిగా వారు తెలియజేశారు.

## ఎన్నికల కౌంటింగ్ వరకు అల్లర్లు చేస్తే కఠిన చర్యలు తప్పవు
## రాయిచోటి డిఎస్పి రామచంద్రరావు

లక్కిరెడ్డిపల్లె,మే 23,ప్రభాతవార్త:
జూన్ 4వ తేదీ వరకు ఎన్నికలు కౌంటింగ్ జరిగేంతవరకు గ్రామాలలో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాయచోటి డిఎస్పి రామచంద్రరావు పేర్కొన్నారు గురువారం లక్కిరెడ్డిపల్లె పోలీస్ స్టేషన్ ఆవరణంలో గ్రామస్థాయి నాయకులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయని అలాగే ఎన్నికలు కౌంటింగ్ జరిగేంతవరకు ఎక్కడే గాని గొడవలు జరగకుండా ప్రశాంతంగా ఉండాలని ఆయన హెచ్చరించారు గ్రామాలలో మద్యం సేవించి ఎన్నికల ఫలితాల గురించి అల్లర్లు చేసిన గొడవలు పడ్డ వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేస్తామన్నారు ఎన్నికలు కౌంటింగ్ ముగిసే వరకు ప్రశాంతత పాటించాలని ఆయన పెంచుకొని ప్రజలను ఇబ్బందులు పెడితే ఎంతటి వారిన వెంటనే అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తామన్నారు జూన్ 4 వరకు ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా ప్రశాంతంగా ఎవరు పనులు వారు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐ జీవన్ గంగనాద బాబు ఎస్సై విష్ణువర్దన్ ప్రజా ప్రతినిధులు గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు

## పాలిటక్నిక్ ఇంజనీరింగ్ విభాగంలో
## ఉద్యోగ,ఉపాధి అవకాశాలు



మైదుకూరు మే 23, ప్రభాతవార్త :
మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి సివిల్,మెకానికల్,ఈఈఈ,కంప్యూటర్ ఇంజనీరింగ్ మరియు ఐటిటి,కెమికల్ ఇంజనీరింగ్ విభాగాలకు అనుమతి లభించిందని కళాశాల ప్రిన్సిపల్ పి.గురుమూర్తి పత్రిక ప్రకటన ద్వార తెలియజేశారు.పై బ్రాంచీలలో డిప్లమా చేసినఎడల అతి పిన్న వయస్సులోనే విద్యార్థులు ప్రభుత్వ లేదా ప్రవేటు సంస్థలలో ఉద్యోగ,స్వయం ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు.తమ కళాశాలలో చేరితే ఉచిత హాస్టల్ వసతి కలదని, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన ఉంటుందన్నారు.మూడు సంవత్సరములు డిప్లమా కోర్సు పూర్తయిన తర్వాత కూడా బిటెక్‌లో చేరటానికి ఈసెట్ ప్రవేశ పరిక్షకు ఉచిత కొచింగ్ ఇవ్వబడునని తెలిపారు.అలాగే ఉద్యోగ అవకాశాలకు,ప్రాంగణ ఎంపికలకు కూడా తోడ్పడటం జరుగుతుందని తెలిపారు. పాలిసెట్ - 24 మొదటి విడత కౌన్సిలింగ్‌కు ప్రకటన వెలువడింది,మే 27వ తేది నుండి జూన్ 5వతేదీ వరకు కౌన్సిలింగ్ ప్రక్రియ జరుగునని ప్రిన్సిపల్ తెలిపారు.పాలీసెట్ - 24కౌన్సిలింగ్ అభ్యర్థులకు మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఉచిత అవగాహన కల్పిస్తున్నట్లు ప్రిన్సిపల్ గురుమూర్తి తెలిపారు.అభ్యర్థులకు కౌన్సిలింగ్ నుండి అడ్మిషన్ పూర్తయ్యేంతవరకు తమ సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు.కావున పైవివరాలకు మైదుకూరు ప్రభుత్వ పాలటెక్నిక్ కళాశాలలో నేరుగా లేదా మొబైల్ నెంబరు 9347410521కు సంప్రదించవలసినదిగా కోరారు.

## ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఏఐఎస్ 5, ఇంటర్‌లో ప్రవేశాలు

కమలాపురం, మే 23, ప్రభాతవార్త: ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలలో (ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఏఐఎస్) ఇంటర్, 5వ తరగతిలో ప్రవేశాలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న కమలాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తులసమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు సంబంధిత పాఠశాలలో సంప్రదించవచ్చున్నారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి



కమలాపురం, మే 23, ప్రభాతవార్త: ప్రభుత్వ పథకాలను సకాలంలో అందించాలని అలాగే పెండింగ్ పనులను పూర్తి చేయాలని జిల్లా అధికారులు యదుభూషణ్‌రెడ్డి, రవీంద్రలు అన్నారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు వారు మండల పరిషత్ సభాభవనంలో గురువారం నియోజకవర్గ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కావునా ప్రతి ఒక్క మండలాధికారి పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, తహసీల్దారు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## చిటికె వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి



రామాపురం, మే 23, ప్రభాతవార్త:
గొర్రెలకు, మేకలకు చిటికె వ్యాధి సోకకుండా నివారించడం కోసం టీకాలు తప్పనిసరిగా వేయించాలని అన్నమయ్య జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి గుణశేఖర్ పిళ్లై తెలిపారు. మండలంలో గురువారం గోపగుడిపల్లె, నీలకంఠారావుపేట, బి.రాచపల్లి గ్రామాల్లో జరుగుతున్న వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 53వేల గొర్రెలు, మేకలు ఉన్నాయని మొదటి విడతగా 20వేల గొర్రెలకు వ్యాక్సిన్ వచ్చిందని వివరించారు. వీటికి చిటికె వ్యాధి సోకకుండా ఉండడానికి మొదటి విడతగా గతంలో చిటికె వ్యాధి వ్యాపించిన గ్రామాల్లో వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. 2వ విడతో మిగిలిన గ్రామాల్లో వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్కింరెడ్డిపల్లె పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు డా.మాలకొండయ్య, మండల పశువైద్యాధికారి డా.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ సహాయకులు రేవతి, రాజకుమారి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొలకలపౌర్ణమి వేడుకలు



తొండూరు, మే 23, ప్రభాతవార్త ః
తొండూరు మండలంలోని సంతకొవ్వూరు పంచాయతీ పరిధిలోని చెర్లోపల్లెలో గురువారం మొలకలపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులంతా ఇదివరకు ఇళ్లల్లో ఉంచిన మొలకలను పూజించి తలపై ఎత్తుకుని రంగురంగుల కాగితాలతో అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. పిల్లలు కూడా మొలకలు ఎత్తుకుని గ్రామోత్సవంలో ఆకర్షణగా నిలిచారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి.....
## .జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మే 23, ప్రభాతవార్త:
ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్వోలు, ఏఆర్వోలు, నోడల్ అధికారులు మరియు ఇతర సిబ్బందిని జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ ఆదేశించారు.గురువారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాల్ నందు జూన్ 4 న రాయచోటి లోని ఓట్ల లెక్కింపు కేంద్రమైన సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు.... ఓట్ల లెక్కింపు గదులలో చేయబోయే ఏర్పాట్లు, లెక్కింపు ప్రక్రియ, తయారు చేయబోయే వివిధ ఫారం లు, లెక్కింపు ప్రక్రియ ముగిసిన అనంతరం తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ అధ్యక్షతన, రాయచోటి మదనపల్లి ఆర్డీవోలు రంగస్వామి, హరిప్రసాద్ లు... ఆర్వోలు, ఏఆర్వోలు, నోడల్ అధికారులు మరియు ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో పోలింగ్ ప్రక్రియను అధికారులందరూ సమర్థవంతంగా నిర్వహించారని తెలిపారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. జూన్ 4వ తారీకు ఉదయం స్ట్రాంగ్ రూములను తెరవడం నుంచి ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత ఈవీఎంలను వేర్ హౌస్ కు తరలించేంతవరకు ప్రతి విషయంపై కూలంకషంగా అవగాహన ఉండాలన్నారు. అంతకుముందు రాయచోటి మరియు మదనపల్లి ఆర్డీవోలు, రంగస్వామి మరియు హరిప్రసాద్ లు ఆర్వోలు, ఏఆర్వోలు, నోడల్ అధికారులు మరియు ఇతర సిబ్బందికి... కండక్ట్ ఆఫ్ ఎలక్షన్ రూల్స్ 1961, మరియు భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలను పాటిస్తూ నిర్వహించాల్సిన పోస్టల్ బ్యాలెట్ ల లెక్కింపు, ఈవీఎం ఓట్ల లెక్కింపు, తదితర అంశాలపై శిక్షణనిచ్చారు.

# దువ్వూరు హౌసింగ్ సిబ్బంది సస్పెన్షన్

దువ్వూరు, మే 23, ప్రభాతవార్త:
దువ్వూరు గృహనిర్మాణ శాఖకు చెందిన ఏఈ శాంతి, వర్క్ ఇన్స్పెక్టర్ దస్తగిరిని జిల్లా అధికారులు సస్పెండ్ చేసినట్లు తెలిసింది. వివరాల్లోకి వెలితే దువ్వూరుహౌసింగ్ కార్యాలయం వద్ద ఉన్న ఇనుప కడ్డీల విశయంలో అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు రావడంతో వాటిపై విచారణ చేపట్టారు. మండలంలో గృహనిర్మాణ శాఖతరపున లబ్దిదారులకు పంపిణీ చేయవలసిన ఇనుప కడ్డీలలో 1500కేజీలు ఎక్కువగా ఉండడమా లేక రికార్డులకు సరిపోకపోవడంతో క్రమశిక్షణ చర్యల క్రింద ఏఈ శాంతి,వర్క్ ఇన్స్పెక్టర్ దస్తగిరిని సస్పెండ్ చేశారు. గృహనిర్మాణ శాఖ నిర్మాణ కార్యాలయం వద్ద ఉన్న కడ్డీలను జిల్లా హౌసింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రం కడపకు తరలించారు.ఈ కడ్డీల విశయంలో ఏఈ, వర్క్ఇన్స్పెక్టర్ సస్పెండ్ కాగా డిఈకి షోకాజ్ నోటీస్ కూడ జారీ చేసినట్లు తెలిసింది. గృహనిర్మాణంపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతోఅతనికి జిల్లా అధికారులు నోటీసు అందజేశారు.

# గ్రంధాలయాలు విజ్ఞాన సముద్రాలు

ప్రొద్దుటూరు, మే 23, ప్రభాతవార్త: పౌర గ్రంధాలయ శాఖ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు




బాలబాలికల గ్రంధాలయం ఆధ్వర్యంలో జరుగుచున్న సమ్మర్ క్యాంప్లో గురువారం23మంది విధ్యార్ధులు హాజరైనట్లు గ్రంధాలయ రికార్డ్ అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్ తెలిపారు. ఈ సంధర్భంగా వైమానిక దళ రిటైర్డ్ అసిస్టెంట్ ఇంజనీర్ యం.వెంకట కొండయ్యవిధ్యార్ధులతో మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన సముద్రాలని గ్రంధాలయాల వలన విధ్యార్ధులకు ఎంతో విజ్ఞాణం సంపాదించుకోవచ్చున్నారు. గ్రంధాలయాలు విద్యాభివృద్ధికిఎంతో ఉపయోగపడతాయన్నారు. విధ్యార్ధులకు మెదడుకు మేతలాంటి అవగాహణ కలిగించే ప్రశ్నలతో ఆకట్టుకున్నారు. విధ్యార్ధుల చేత దేశభక్తి గీతాలను పాడించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ వి.ఇబ్రహీం సాహెబ్, రెహ్మాన్ ఖాన్ విధ్యార్ధులు పాల్గొన్నారు.

# పెంచలకోనకు తరలివెళ్లిన అశేష భక్త జనం
## - నరసింహస్వామి పాదాల చెంత భారీ అన్నదానం



చిట్వేలి, మే 23, ప్రభాతవార్త:
భక్తుడు ప్రహ్లాదుడును రక్షించేందుకు ఉగ్రరూపాన్ని ధరించిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి కొలువైన పెంచలకోనత దేవస్థానానికి స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా అశేష భక్తజనం తరలివెళ్లారు. గురువారం స్వామి వారి కల్యాణం కావడంతో భక్తజన సందోహం మరింతగా పెరిగింది. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంట స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలతో పాటు సుదూర జిల్లాల ప్రజలు పెంచలకోనకు వేలాది మంది తరలివెళ్లారు. భక్తులకు ఆకలి, దప్పికలను తీర్చే క్రమంలో మండల పరిధిలోని తిమ్మాయపాలెం క్రాస్ రోడ్డు సమీపంలో గల శ్రీనరసింహస్వామి పాదాల గుడి చెంత కరణం వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో వెంకటరాజుపల్లి గ్రామానికి చెందిన కొడిదెల గంగాధర్ తమ గ్రామస్థుల సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు 2వేల మంది భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు. సేవా కార్యక్రమాలపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద
# పటిష్టమైన బందోబస్తు

వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంగణాల్లోకి అనుమతికుంచ కుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపడుతున్నామన్నారు.పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలన్నింటికీ కౌంటింగ్ ను కడప రిమ్స్ సమీపంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో మొత్తం 112 సీసీ కెమెరాల నిఘాలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. పార్లమెంటు, ప్రతి అసెంబ్లీ సెగ్మెంటులకు 14 చొప్పున ఈవిఎం టేబుళ్లను అలాగే పోస్టల్ బ్యాలెట్ కు కూడా 14 టేబుళ్లను ఏర్పాటు చేయడమైనదన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామని, ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కౌంటింగ్ కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల వద్ద ప్రత్యేక భద్రతా బలగాలను ఏర్పాటు చేశామని, అన్ని కౌంటింగ్ హాళ్ళల్లో, స్ట్రాంగ్ రూముల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్, ఈవిఎం పోలింగ్ కౌంటింగ్ కోసం అడిషినల్ ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని, కౌంటింగ్ అధికారులకు మొదటి ర్యాండమైజేషన్ ఈనెల 25న నిర్వహించనున్నామని, వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాల సన్నద్ధంగా ఉంటూ పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో
# పౌర్ణమి సంధర్భంగా అన్నదానం

ప్రొద్దుటూరు, మే 23, ప్రభాతవార్త: వైశాఖ మాస పౌర్ణమి సంధర్భంగా గురువారం పట్టణంలోని



2టౌన్ పోలీస్ స్టేషన్ కూడలిలో ఉన్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్దచల్లా మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా చల్లా రవిశంకర్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ తమ కుటుంబం తరపున దాదాపుగత రెండున్నర సంవత్సరాలుగా ప్రతి శనివారం, పౌర్ణమి రోజున అన్నదానం నిర్వహిస్తూ వస్తున్నామని వివరించారు. ప్రొద్దుటూరు పట్టణానికి ఎంతో మంది అనునిత్యం వివిధపనుల నిమిత్తం వస్తారని, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారి కోసం తాము ఈ అన్నదానం నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్,సీతంపల్లి రమణ, నల్లం రవిశంకర్, బోడె ప్రసాద్, యేసునాథ రెడ్డి, జయచంద్ర, ఈశ్వర్ రెడ్డి, మూరబోయిన శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపాకలో వైభవంగా శ్రీవారి కల్యాణం







మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. పుణ్యాహవచనం, పవిత్రహోమం, కంకణధారణ, మాంగళ్యధారణ, మంగళాశాసనం ఘట్టాలతో శ్రీవారి కల్యాణం జరిగింది. చివరిగా నక్షత్రహారతి, మంగళహారతి కార్యక్రమంతో కల్యాణం ముగిసింది. భక్తులకు టీటీడీ మంచినీరు, మజ్జిగ, ప్రసాదాలు అందించింది. శ్రీవారి కల్యాణం అనంతరం పెద్దసంఖ్యలో భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగాస్వరూపానందేంద్రస్వామి అనుగ్రహభాషణం చేస్తూ, భగవంతుని తత్వాన్ని తెలుసుకునేందుకు శరణాగతి తప్ప మరో మార్గం లేదని భక్తులకు అన్నమయ్య తెలియజేశారన్నారు. 600 సంవత్సరాలకు పూర్వమే శ్రీవారి తత్వాన్ని, భక్తి, ప్రపత్తి, శరణాగతిని సామాన్యులకు అర్థమయంయ్యేలా చెప్పారన్నారు. భగవంతునిపై పూర్తి విశ్వాసంతో నామసంకీర్తనం చేస్తే ముక్తి కలుగుతుందని అన్నమయ్య కీర్తనల ద్వారా అవగతమవుతుందని వివరించారు. అంతకుముందు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఉదయం 9 నుండి 10 గంటల వరకు సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు తిరుపతికి చెందిన ఉదయభాస్కర్, హేమమాలిని సంగీత సభ, రాత్రి 7 గంటలకు తిరుపతికి చెందిన శ్రీ శ్రీనివాస్ బృందం హరికథ గానం చేసారు.అలాగేరాజంపేట-కడప హైవేలో ఉన్న 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద శనివారం సాయంత్రం శ్రీవారి ఊంజల్సేవ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు నారాయణస్వామి, నాగలక్ష్మీ




బృందం అన్నమయ్య కీర్తనలను ఆలపించనున్నారు. రాత్రి 7.30 గంటలకు తిరుపతికి చెందిన లక్ష్మీకుమారి బృందం హరికథ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు డా. విభీషణ శర్మ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బైక్‌ను ఢీకొన్న ట్రాక్టర్ : వ్యక్తి మృతి

చిట్వేలి, మే 23, ప్రభాతవార్త: చిట్వేలి గ్రామం గురుగుపల్లి రహదారి సాయిబాబా గుడి సమీపంలో



గురువారం మధ్యాహ్నం 3.45 గంటలకు బైకును ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో మైలపల్లి అరుంధతివాడకు చెందిన కేతరాచపల్లి బలరామయ్య కుమారుడు చందు కిశోర్(18) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం ముందు వెళ్తున్న ట్రాక్టరును బైకు దాటే క్రమంలో మలుపు వద్ద ఎలాంటి సిగ్నల్ లేకుండా ట్రాక్టరుని డ్రైవర్ కుడి వైపునకు తిప్పడంతో బైకుకు ట్రాక్టర్ ఇంజిన్ తగిలి రోడ్డుపై పడిందన్నారు. కింద పడ్డ వ్యక్తిపై ట్యాలీ వెళ్లడంతో మృతుడు చందు కిశోర్ అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. బైకులో ఉన్న మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం తరలించామని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సుధాకర్ తెలిపారు.

## డాక్యుమెంట్ పోయినది

దువ్వూరు సయ్యద్ ఖాన్, దువ్వూరు ముస్తాక్ ఖాన్, దువ్వూరు కరీముల్లా ఖాన్, D/no: 22/243, మౌలానా ఆజాద్ వీధి నెం 2 ,ప్రొద్దుటూరు టౌన్ మరియు (మం) ,వైఎస్ఆర్ కడప జిల్లా, ఏ.పీ., వీరికి సంబంధించిన గిఫ్ట్ డిడ్ డాక్యుమెంట్ గాంధీ రోడ్డు లో జిరాక్స్ కు వెళ్తుండగా పోయినది, ఈ డాక్యుమెంట్ నెంబర్ 2450/2000 పోయినది దొరికిన వారు పై అడ్రస్ కు తెలపగలరు

# భువనగిరిపల్లెలో వైభవంగా లక్ష్మీ నరసింహస్వామికి గరుడసేవ

రాజంపేట అర్బన్, మే22 ప్రభాతవార్త
జాతీయ రహదారి పక్కనే భువనగిరి పల్లె కొండపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో గురువారం రాత్రి గరుడసేవ సేవ ఘనంగా జరిగింది. ఉదయం జరిగిన గ్రామోత్సవంలో మహిళా భక్తులు పోటెత్తారు. గ్రామంలో మహిళలు సమర్పించే తమ ఊభయంలో భాగంగా మొలకెత్తిన విత్తనాలను, మోసులను కుండలలో ఊరేగింపుగా తీసుకువస్తారు. గ్రామోత్సవం అనంతరం స్వామికి ఇవి సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన గరుడసేవ అంగరంగ వైభవంగా జరిగింది . గరుడ సేవ లో గ్రామంలో అందరూ పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. స్వామి ఊరేగింపులో ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పూల హరిప్రసాద్, కావేరి గారి వెంకటరమణ, నామాల రాజశేఖర్, కంబాయి గారి, సుబ్బ నరసింహులు, మన్నేరు లక్ష్మి నరసయ్య, కొమ్మూరు సుబ్బనసయ్య , మాజీ సర్పంచ్ ఎంఎల్ నారాయణ, ఆలయ పురోహితులు, తదితరులు పాల్గొన్నారు. భువనగిరి పల్లె బ్రహ్మోత్సవాలలో జనసేన పార్లమెంట్ సమన్వయకర్త ఎల్లటూరు శ్రీనివా రాజు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అంతకుముందు ఎమ్మెల్సీ శ్రీ రామచంద్రయ్యకు ఆలయ ధర్మకర్త మండలి ,పురోహితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు.





గ్రామోత్సవంలో మొలకలతో మహిళా భక్తులు

ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్సీ రామచంద్రయ్య

## గొప్ప సంఘ సంస్కర్త అన్నమయ్య



వేంపల్లె, మే 23, ప్రభాతవార్త ః
తాళ్లపాక అన్నమాచార్యులు పదకవితా పితామహుడు, తెలుగులో తొలి వాగ్గేయకారుడు, గొప్ప సంఘ సంస్కర్త అని రాష్ట్ర కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కీర్తించారు. గురువారం వేంపల్లెలో అన్నమయ్య 616వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ రాజా రామమోహన్‌రాయ్, వీరేశలింగం పంతులు, ఈశ్వరచంద్ర విద్యాసాగర్ లాంటి గొప్ప సంఘసంస్కర్తల కంటే ముందే తన సంకీర్తనల ద్వారా సమాజంలోని మూఢాచారలను నిర్మూలించేందుకు అన్నమయ్య కృషి చేశారన్నారు. అన్నమయ్య కళియుగ దైవం వెంకటేశ్వరస్వామి భక్తుడన్నారు. అన్నమయ్య పేరు మీద అన్నమయ్య జిల్లాను ఏర్పాటు చేయడం ముదావహం అన్నారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, వేమారాజ, బాలం సుబ్బరాయుడు, బద్రినాథ్, రవి, మదార్, మహబూబ్‌బాషా, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ విజయవంతం చేయండి



వేంపల్లె, మే 23, ప్రభాతవార్త ః
అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె.నాగరాజు ఆదేశించారు. వేంపల్లె మండలంలో గురువారం అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు చేశారు. అంతేకాకుండా 18-60ఏళ్లు పైబడిన వారికి, గత ఐదేళ్ల నుండి క్షయవ్యాధికి సంబంధించి చికిత్స పొందిన వారికి, కుటుంబ సభ్యులకు, మధుమేహం ఉన్నవారికి, ప్రత్యేకించి మద్యపానం, ధూమపానం సేవించే వారికి అలాగే బీఎంఐ 18కి తగ్గిన వారికి అవగాహన కల్పిస్తూ బీసీజీ వ్యాక్సిన్ వేయాల్సిందిగా సూచించారు. ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యుల సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్వాతిసాయి, ఖాజాముద్దీన్, కేఎస్‌వి ప్రసాద్, సీహెచ్‌వో వెంకటరత్నం, సూపర్‌వైజర్లు ఫకృద్ధీన్, అరుణాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంపల్లె, మే 23, ప్రభాతవార్త ః వేంపల్లె సబ్‌స్టేషన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ జేఈ శివదినేష్ తెలిపారు. రాజీవ్‌నగర్ కాలనీ, గురుకుల పాఠశాల, ఫైర్‌స్టేషన్, ఎన్టీఆర్ సర్కిల్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను ఉదయం 8.30గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు అందరు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## చైన్‌స్నాచర్ అరెస్ట్

కడప క్రైం, మే 23, ప్రభాతవార్త:
పట్టణంలోని చిన్నచౌకు ఏరియా ముత్తరాసుపల్లెలో మహిళ మెడలో గొలుసు లాక్కొని వెళ్లిన నగరానికి చెందిన నల్లపు అంజిని గురువారం దేవుని కడప రోడ్డులో అరెస్టు చేసి సుమారు 27 గ్రాముల బంగారు సరుడును స్వాధీనం చేసుకున్నట్లు చిన్నచౌకు పోలీసులు తెలిపారు. వాటి విలువ సుమారు రూ.1.50లక్షలు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ చిన్నచౌకు పీఎస్ ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ రఫీ, రవికుమార్‌లను అభినందించడం జరిగింది. ఈ మేరకు ఎస్పీకి రివార్డుల కొరకు సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు.

## త్రైత సిద్ధాంత గ్రంథాలను విక్రయించేందుకు డీఎస్పీకి వినతి..



కలికిరి, మే 23, ప్రభాతవార్త: మండలంలోని గ్రామాల్లో అన్ని మతాల సారాంశాలను అన్ని త్రైత సిద్ధాంత గ్రంథాలను విక్రయించుకునేందుకు సభ్యులు రామకృష్ణ గురువారం అన్నమయ్య జిల్లా డీఎస్పీకి వినతిపత్రం అందజేశారు. పరిశీలించిన డీఎస్పీ అనుమతి మంజూరు చేస్తూ కలికిరి సీఐ మోహన్‌కు సంప్రదించి వారి అనుమతి పొందాలని సూచించడం జరిగింది. ఈమేరకు ఆయన సీఐ మోహన్‌ను సంప్రదించి వినతిపత్రం అందజేశారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ శాస్త్రబద్ధమైన జ్ఞానాన్ని గ్రంథాలలో పొందుపరిచి అన్ని మతాల వారికి అర్థమయ్యే విధంగా స్వామి వారు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, ద్వితీయ దైవగ్రంథములను తమ సభ్యులు కలికిరి మండల పరిసర ప్రాంతాల్లో ఈనెల 27 నుంచి జూన్ 2 వరకు అనుమతి కోరడం జరిగిందన్నారు.

## అంగరంగ వైభవంగా పెంచల నరసింహస్వామి కల్యాణం



కడప వైద్యవిభాగం, మే 23, ప్రభాతవార్త: కడప నగర శివార్లలోని మద్రాస్ రోడ్డు జేఎంజే కాలేజీ వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ పెంచల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ పెంచల లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం గురువారం ఉదయం అంగరంగ వైభవంగా జరిగింది. దొడ్డపనేని చంద్రశేఖర్ నాయుడు, వారి ధర్మప్నతి భారతి, కుమారుడు దొడ్డపనేని రాజా నాయుడు, దొడ్డపనేని రాణి రుషిత కల్యాణం జరిపించారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొని కల్యాణం తిలకించారు. ఈ కార్యక్రమం బ్రహ్మోత్సవ కమిటీ వేముల హరిప్రసాద్, గంగులు, వేముల గిరిప్రసాద్, గొడుగునూరు నరసింహులు, నరసింహ సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కువైటు లో గుండెపోటుతో మృతి

అట్లూరు,మే 23,ప్రభాతవార్త:



బ్రతుకు జీవనం కోసం కన్న తల్లిదండ్రులను భార్యపిల్లలను వదిలి దేశాం కాని దేశమైన కువైట్ వెళ్లి ఎండనక వాననక కాయం కష్టం చేసి కుటుంబ సభ్యులను పోషించే వ్యక్తి హటాత్తుగా మృతి చెందాడు అనే వార్త వింటే ఆ కుటాంబానికే కాదు గ్రామంలోని అన్ని కుటుంబాలు విషాద ఛాయలు ఉనుకున్నాయి వివరాల్లోకి వెళితే మండలంలోని కామసముద్రం గ్రామానికి చెందిన ఈటే రామయ్య ఒక్కగానొక్క కొడుకు అయ్యరయ్య 38 గురువారం కువైట్లో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందాడు,అవారయ్య భార్య లక్ష్మమ్మ కుమార్తె,కుమారుడు తల్లిదండ్రులు దు:ఖంలో తల్లడిల్లారు.

## విద్యార్థులకు హనుమాన్ చాలీసా తరగతులు,

మైదుకూరు మే 23, ప్రభాతవార్త
: పట్టణంలోని శివుని మాణ్యం వీధిలోని వినాయకాస్వామి గుడిలో మే 4వతేది నుండి 3వతరగతి నుండి 8వతరగతి చదువుతున్న విద్యార్థులకు శ్రీరామ కథ,హనుమాన్ చాలీసా లపై సేవాభారతి ఆధ్వర్యంలో తరగతులు నిర్వహిస్తామన్నారు.ఈ సందర్భంగా ఈనెల 31వ తేదీ సాయంత్రం ఐదున్నర గంటలకు ముగింపు కార్యక్రమం ఎర్పాటు చేయడమైనదని.ఈ కార్యక్రమాన్ని మార్గదర్శం చేయడానికి శ్రీశ్రీగిరిజానందస్వామి వస్తున్నారు. కావునా పిల్లల తల్లిదండ్రులు,స్వయం సేవకులు,కార్యకర్తలు ప్రతి ఒక్కరు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరారు

## 27నుండి పూలంగళ్లు-వైఎస్ఆర్ సర్కిల్ వన్‌వే



పులివెందుల, మే 23, ప్రభాతవార్త ః
పులివెందులలో ఈనెల 27వ తేదీ నుండి పూలంగళ్ల కూడలి -వైఎస్ఆర్ సర్కిల్ వరకు వన్‌వే అమలు చేస్తున్నట్లు అధికారులు నిర్ణయించారు. గురువారం పులివెందులలోని మున్సిపల్ కార్యాలయంలో కమీషనరు రమణారెడ్డి, ఆర్టీసీ, పోలీసు, తదితర శాఖల అధికారులు సమావేశం అయ్యారు. వైఎస్ఆర్ సర్కిల్ నుండి సెంట్రల్‌బోలేవార్డు మీదుగా పూలంగళ్ల వరకు ఏ వాహనాలు ప్రయాణించేందుకు అనుమతి ఉండదని తెలిపారు. అలాగే ఫుట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణలు, ముందుకు వచ్చిన షెడ్లు, ఇతరత్రా వాటిని యజమానులే స్వచ్ఛందంగా తొలగించాలని అధికారులు నిర్ణయించారు. నిర్దేశించిన మార్గాలలోనే వాహనాలను నిలుపుదల చేయాలని ప్రజలకు సూచించారు. రాత్రి 10.00గంటల నుండి ఉదయం 6.00గంటల వరకు మాత్రమే దుకాణదారులు వాహనాల ద్వారా సరుకులను అన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ విషయాలపై అవగాహన కల్పించేందుకు అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు.

## 10 వేల నుండి 20 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తాం : రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం

వీరబల్లి, మే23,ప్రభాతవార్త :
ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 10వేల నుండి 20వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తామని రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని హరిహర దేవాస్థానం నందు శ్రీ లక్ష్మనరసింహ స్వామి, శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన హజరై పూజలు నిర్వహించి స్వామి వారి ఆసీస్సులు పొందారు. అనంతరం స్థానిక మండల టిడిపి నాయకులు తాటిగుట్ల శ్రీదర్ రెడ్డి నివాసంలో ఆయనతో, నాయకులతో కార్యకర్తలో మాట్లాడారు. అనంతరం స్థానిక విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో ప్రజలు టిడిపికే ఓట్లు వేశారన్నారు. వీరబల్లి మండల ప్రజలు టిడిపి పార్టీకి మొగ్గు చూపుతూ ఓట్లు వేశారని తెలిపారు. 10 వేల నుండి 20వేల లోపు ఓట్లు మెజారిటీతో గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు ఖచ్చితంగా ముఖ్యమంత్రి అవుతాడని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వస్తే వీరబల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా గ్రామాలలో నీటి సమస్య లేకుండా చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమమంలో మండల టిడిపి అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, టిడిపి నాయకులు రెడ్డెప్ప రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదంర్శి సుగవాసి ప్రసాద్ బాబు




వీరబల్లి, మే23,ప్రభాతవార్త :
మండలంలోని ఈడిగపల్లె నందు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో మెలకల పౌర్ణమి సందర్భంగా లక్ష్మీనరసింహ స్వామికి కళ్యాణం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆసీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటటీ సభ్యులు ఆయనను శాలువాలతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమమంలో మండల టిడిపి నాయకుడు తాటిగుట్ల శ్రీదర్ రెడ్డి మండల టిడిపి అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, టిడిపి నాయకులు రెడ్డెప్ప రెడ్డి, చిన్ననరెడ్డి, రామచంద్ర, రమేష్, భాస్కర్, తిమ్మయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 26వ వైయస్ రాజారెడ్డి వర్ధంతి. ప్రజాసేవే వైయస్ రాజారెడ్డి లక్ష్యం: కొరముట్ల.



చెప్పు రైల్వే కోడూరు మే 23 ప్రభాతవార్త..
పేద ప్రజలకు సేవ చేయడమే వైయస్ రాజారెడ్డి ధ్యేయం అని స్థానిక ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు.దివంగత వైయస్ రాజారెడ్డి 26 వ వర్ధంతిని ఘనంగా వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రామిరెడ్డి ధ్వజ రెడ్డి వైసీపీ సీనియర్ నేతలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ పేదలకు ఎన్నో సేవలు చేసి అత్యంత ప్రజాదరణ కలిగిన ఏకైక నాయకులు వైయస్ రాజారెడ్డి అని వారు కొనియాడారు. ముఖ్యంగా పేదల సేవలో రాజారెడ్డి పాత్ర గొప్పదని వారు కొనియాడారు. గురువారం ఉదయం వైఎస్సార్సీపీ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులర్పించిన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజా రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమన వర్మ, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్,ముజీబ్,జిల్లా కోఆప్షన్ సభ్యులు వైస్ అన్వర్ భాష,ఏపీటీడీసీ డైరెక్టర్ మండల నాగేంద్ర,సర్పంచ్ శివయ్య ఉపసర్పంచ్ శివ సాయి,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్,పట్టణఅధ్యక్షుడు సిహెచ్ రమేష్,ఎంపీటీసీ లత,ఎక్స్ జడ్పీటీసీ రాజేశ్వరమ్మ,కొరెడ్డి సిద్దయ్య,వైస్ కరీముల్లా,మస్తాన్ బాషా, నాగరాజా, మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతకుంట చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు

దువ్వూరు, మే 23, ప్రభాతవార్త: మండల పరిధిలోని చింతకుంట చెరువులో రాత్రిపూట అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు. గత రెండు, మూడురోజులుగా రాత్రి పూట చెరువులో మట్టిని హిటాచీలు ఏర్పాటుచేసి టిప్పర్ల ద్వారా వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారని గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అందులోభాగంగా శుక్రవారం చెరువులో 3హిటాచీలు ఉండగా రెవెన్యూ శాఖకు సంబంధించిన సిబ్బంది వాటిని నిలిపివేశారు. ఈ విశయాన్ని పై అధికారులకు తెలియజేశారు.

## వేసవి తరగతులను సద్వినియోగం చేసుకోండి

చాపాడు, మే 23, ప్రభాతవార్త: గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి తరగతులను మండలంలోని విధ్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని చాపాడుగ్రంధాలయ అధికారి శివశంకర్ రెడ్డి తెలిపారు. ఈ వేసవి తరగతులలో విద్యార్థులకు నీతి కథలు, తెలుగు వ్యాకరణం సంధులు, సమాసములు, దేశభక్తి పాటలు, సంగీతము,పద్యాలు నేర్పించనున్నట్లు ఆయన తెలిపారు. మొదటి రోజు గురువారం 32మంది విధ్యార్థిని, విధ్యార్థులు హాజరైనట్లు తెలిపారు.

## భక్తజనంతో కిక్కిరిసిన వేయినూతుల కోన



పెండ్లిమర్రి, మే 23, ప్రభాతవార్త: మండలంలోని చిన్నదాసరిపల్లె సమీపంలో వెలసిన వేయినూతల కోన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం గురువారం భక్తులకు కిక్కిరిసింది. స్వామి వారికి మండలం నుంచే కాకుండా ఇతర ప్రాంతాలకు భక్తులు భారీగా తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ సమీపంలో నిర్వహించడం జరిగింది. స్వామి వారి ఊరేగింపు ఆలయం నుంచి చిన్నదాసరిపల్లె వరకు బాణాసంచా, డప్పు వాయిద్యాల నడుము ఊరేగింపు జరిగింది. భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ దర్మకర్త పి.హరిప్రసాద్ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూశారు. పోలీసులు ఎస్పీ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ ఆధ్వర్యంలో సీఐ నాగరాజు, ఎస్సై హరిప్రసాద్‌లు బందోబస్తు నిర్వహించారు.

## వయోజన బీసీసీ వ్యాక్సిన్ కేంద్రాలు ఆకస్మిక తనిఖీ

### జిల్లా అడిషినల్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శైలజ



పీలేరు, మే 23 ప్రభాతవార్తః
నియోజకవర్గంలోని గుర్రంకొండ మండల పరిధిలో వయోజన బీసీజీ టీకా కేంద్రాలను పరిశీలించారు. మండలంలోని చెర్లోపల్లె, గుర్రంకొండ, సచివాలయాలను తరిగొండ రామాపురం, సచివాలయంలో తనికీచేశారు. తరిగొండ పీహెచ్‌సీ సందర్శించి రికార్డును పరిశీలించి డాక్టర్ పలు సలహాలు సూచనాలు చేశారు. ఆసుపత్రి నందు గర్భవతులు డెలివరీ అయ్యేటట్లుగా చూసుకోవాలని గర్భవతుల రికార్డులను పరిశీలించి ల్యాబ్ నందు పరీక్షల్ని మెరుగుపరుచుకోవాలని , టెక్నీషియన్ పనితీరు మార్చుకోవాలని సూచించారు. ప్రతి గురువారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ఉచిత టీకా వినియోగించుకుని టీబీ రహిత భారతదేశంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గుర్రంకొండ, తరిగొండ మెడికల్ ఆపీసర్స్ డాక్టర్ సులక్షణ, రవీంధర్‌నాయక్,చెన్నారెడ్డి, మురళి, శ్రీనివాసులు, నాగిరెడ్డిసీతారామయ్య, నాగరాజు, రమణనాయక్, లక్ష్మీదేవి, గంగులమ్మ, వాణి, ఏఎన్ఎమ్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తెదేపా శ్రేణులు

పీలేరు, మే 23 ప్రభాతవార్తః



తెదేపా జాతీయనేత, పీలేరు నియెజకవర్గ ఇన్‌చార్జి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తనయుడు యువనాయకుడు నల్లారి అమరనాధరెడ్డికు తెదేపా శ్రేణులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని కోటపల్లె క్రాస్‌లో నల్లారి అమరనాధరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేకు కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. పెద్ద ఎత్తున తెదేపా నాయకులు, కార్యకర్తలు నల్లారి అభిమానులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా యువనేత అమరనాధరెడ్డి మాట్లాడుతూ రాబోయే
రోజుల్లో ఆత్మవిశ్వాసంతో మంచి నిర్ణయాలు తీసుకుంటూ మీజీవిత గమ్యాన్ని నిర్దేశించు కుంటు మీ ఆశలను ఆశయాలను సాధించు కుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని హదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ఎస్. అమరనాధరెడ్డి,కొత్తపల్లె, శ్రీనాధరెడ్డి, ఫైరోజ్ నల్లారి రియాజ్, చిన్న, శివారెడ్డి, నరేష్‌రెడ్డి, వసంతలరాజ, గాండ్ల విజయ్‌కుమార్, ఖాదర్, బాబు రమేష్, సురేష్, గిడ్డు, ఖాజా, బాలకష్ణ, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమం కోసం మనమంతా ఏకమవుదాం



ప్రొద్దుటూరు, మే 23, ప్రభాతవార్త: రాష్ట్రంలో బీసీల సంక్షేమం కోసం సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం విశేష కృషి చేస్తుందని సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.గురువారం సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం పదవ వార్శికోత్సవం సంధర్భంగా స్థానిక నందిని క్లాత్ మార్కెట్‌లోని జిల్లా కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల జనాభా ప్రాతిపదికన రాజ్యాంగ పదవులు పొందుతేనే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ దిశగా మనమంతా ఏకమైపోరాటం చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిరామచంద్ర రాజు, కోశాధికారి బలపనూరు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు నల్లం రవిశంకర్, సభ్యులు ప్రసాద్ మరియు బీసీ నాయకులు వెంకటరమణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అనఘాదేవి సమేత దత్తాత్రేయ స్వామి ఆలయంలో వైశాఖ శుద్ధ పూర్ణిమ పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణ వ్రతం

శ్రీ అనఘాదేవి సమేత దత్తాత్రేయ స్వామి ఆలయంలో వైశాఖ శుద్ధ పూర్ణిమ పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణ వ్రతం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆలయ పురోహితులు శ్రీనివాసశర్మ ,వీరేశచారీ స్వాములు దంపతులచే సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్త వి యానాదిరెడ్డి , లక్ష్మీ నరసమ్మ, శారదలు అన్ని ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



